కాలె యాదయ్యపై కోడిగుడ్లతో దాడి

- చేవెళ్ల ఎమ్మెల్యేకు కాంగ్రెస్‌శ్రేణుల తీవ్రనిరసన
- షాబాద్‌లో 'కల్యాణలక్ష్మి' పంపిణీలో అడ్డగింత
- పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు లేదని ఫైర్

షాబాద్‌లో ఎమ్మెల్యే యాదయ్య కారుపై కాంగ్రెస్ శ్రేణులు వేసిన కోడిగుడ్లు

షాబాద్, ఆగస్టు 28: 'గో బ్యాక్ ఎమ్మెల్యే.. ఎమ్మెల్యే డౌన్ డౌన్' అంటూ సొంత పార్టీ నాయకుల నుంచి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు నిరసన సెగ తగిలింది. పదేండ్లు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన నాయకులను పక్కన పెట్టి.. తనకు ఇష్టమొచ్చిన వారిని వెంట తిప్పుకొని తమను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. బుధవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్ మండలంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయడానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య వచ్చారు. అప్పటికే కాంగ్రెస్ పార్టీలోని మరో వర్గం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మండల పరిషత్తు కార్యాలయం ముందు నిల్చున్నారు. ఎమ్మెల్యే వాహనం కార్యాలయం ముందుకు రాగానే ఒక్కసారిగా 'ఎమ్మెల్యే డౌన్ డౌన్.. గో బ్యాక్ ఎమ్మెల్యే' అంటూ పెద్ద పెట్టున నినదాలు చేశారు. కోడిగుడ్లు, టామటాలు, వాటర్ బాటిళ్లతో ఎమ్మెల్యే వాహనంపై దాడి చేశారు. పదేండ్ల క్రితం కాంగ్రెస్ పార్టీలో గెలిచి అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యే యాదయ్య.. పదేండ్ల పాటు అక్కడ అన్నీ అనుభవించి.. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ పార్టీలోకి వచ్చారని మండిపడ్డారు. షాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలున్నాయని, ఒక వర్గానికి మాత్రమే సమాచారం ఇస్తున్నారని, ఇంకో వర్గాన్ని పట్టించుకోకుండా, వారు చేపట్టే అభివృద్ధి పనుల బిల్లులు నిలిపివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సుమారు గంటకు పైగా సొంతపార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టడంతో ఎమ్మెల్యే కారు దిగి కిందికి రాలేదు. షాబాద్ సీఐ కాంతారెడ్డి ఆందోళనకారులను సముదాయించారు. పటిష్ట భద్రత మధ్య కార్యాలయంలోకి అడుగుపెట్టిన ఎమ్మెల్యే.. కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు కొన్ని చెక్కులు పంపిణీ చేసి వెళ్లిపోయారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి.. ఆయన చేతిలో ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామెన భీంభరత్, ఎమ్మెల్యే వర్గానికి పడటం లేదని, దీంతోనే దాడులు జరుగుతున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు.

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలి

- ప్రభుత్వానికి కోఆర్డినేషన్ కమిటీ డిమాండ్

హైదరాబాద్, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని కోఆర్డినేషన్ కమిటీ నేతలు డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బుధవారం నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ ధర్మతేజ మాట్లాడారు. కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించిన తర్వాతే విశ్వవిద్యాలయాల్లో కొత్త అధ్యాపక నియామకాలు చేపట్టాలని కోరారు. అప్పటివరకు ఏడో వేతన సవరణ ప్రకారం బేసిక్, డీఏ, హెచ్‌ఆర్‌ఏ తో యూజీసీ పే స్కేల్ ఇవ్వాలని, సర్వీస్‌ను గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజాభవన్‌లో 500 మందితో సామూహిక విజ్ఞాపనపత్రాల సమర్పణ, ఇందిరాపార్క్ వద్ద పెద్దఎత్తున ధర్నాకు పిలుపునిస్తామని హెచ్చరించారు. కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నర్సింహులు, యాదగిరి కంభంపాటి, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ కే అవినాశ్ , డాక్టర్ ఎం కిశోర్‌కుమార్, డాక్టర్ మఖ్దుం మొహియుద్దీన్, డాక్టర్ పడాల లక్ష్మణ్, డాక్టర్ పీ రాధాకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

5 జిల్లాల్లో సున్నపురాయి, గ్రానైట్ నిల్వలు

మైనింగ్ కోసంప్రభుత్వానికి టీజీఎండీసీ నివేదిక

హైదరాబాద్, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని 5 జిల్లాల్లో భారీగా సున్నపురాయి (లైమ్‌స్టోన్), గ్రానైట్ నిల్వలు ఉన్నట్టు తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ (టీజీఎండీసీ) గుర్తించింది. సూర్యాపేట, వికారాబాద్, నల్లగొండ జిల్లాల్లో సున్నపురాయి గనులు.. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వివిధ రకాల గ్రానైట్ నిల్వలు ఉన్నట్టు వెల్లడించింది. ఈ గనుల తవ్వకానికి అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. సూర్యాపేట జిల్లాలోని మేళ్ల చెరువు, మఠంపల్లి, రఘునాథపాలెం, రామాపుర, దొండపాడు, నల్లగొండ జిల్లాలోని దామరచెర్ల, వికారాబాద్ జిల్లాలోని జీవాంగి, మల్కాపూర్ ప్రాంతాల్లో 276.83 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో సున్నపురాయి నిల్వలు ఉన్నట్టు గుర్తించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు, ఖమ్మం జిల్లాలోని కొత్తగట్టు, తాళ్లపూసపల్లె, నమిలికొండ, వెంతడుప్ప తదితర ప్రాంతాల్లో 83.23 హెక్టార్లలో ఎరుపు, నలుపు, తెలుపు, బ్రౌన్ గ్రానైట్‌ను గుర్తించింది. ఈ 4 రకాల గ్రానైట్ 28,400 క్యూబిక్ మీటర్లలో విస్తరించి ఉన్నట్టు నిర్ధారించింది. రాష్ట్రంలో కొత్త మైనింగ్ లీజులపై 2022 మార్చి నుంచి నిషేధం అమల్లో ఉండటంతో మైనింగ్‌కు అనుమతించడంలేదు. గతంలో మంజూరైన లీజులకు మాత్రమే రెన్యూవల్స్, ట్రాన్స్‌ఫర్స్ కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా సున్నపురాయి, గ్రానైట్ గనులను గుర్తించిన ప్రాంతాల్లో మైనింగ్‌కు అనుమతిస్తే ప్రభుత్వానికి మరింత ఆదాయం వస్తుందని టీజీఎండీసీ చెప్తున్నది.

ప్రస్తుతం 70 వేల హెక్టార్లలో మైనింగ్

ప్రస్తుతం రాష్ట్రంలో అన్నిరకాల గనుల్లో కలిపి దాదాపు 70 వేల హెక్టార్లలో మైనింగ్ జరుగుతున్నది. బొగ్గు లాంటి మేజర్ మైనింగ్‌స హా గ్రానైట్, రోడ్ మెటల్, సున్నపురాయి, క్వార్ట్జ్, ఫెల్డ్‌స్పార్ తదితర మైనర్ మినరల్స్‌కు సంబంధించిన 2,500 లీజుల్లో సుమారు 700 లీజులు యాక్టివ్‌గా లేవు. మైనింగ్ ద్వారా ప్రభుత్వానికి ఏటా దాదాపు రూ.5,500 కోట్ల ఆదాయం సమకూరుతున్నది. ఇందులో సింగరేణి నుంచి అధికంగా రూ.2,900 కోట్లు, ఇసుక ద్వారా రూ.675 కోట్లు వస్తున్నాయి. మిగిలిన ఆదాయం గ్రానైట్, రోడ్ మెటల్, సున్నపురాయి, క్వార్ట్జ్, ఫెల్డ్‌స్పార్ ద్వారా సమకూరుతున్నది.

31న 'లైబ్రేరియన్' సర్టిఫికెట్ల వెరిఫికేషన్

హైదరాబాద్, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ): ఇంటర్మీడియట్ విద్యామండలి, సాంకేతిక విద్యాకమిషనర్‌శాఖలోని పోస్టులకు ఎంపికైన లైబ్రేరియన్ అభ్యర్థులకు రెండోదఫా సర్టిఫికెట్ వెరిఫికేషన్ 31న ఉంటుందని టీజీపీఎస్సీ బుధవారం ప్రకటనలో తెలిపింది. హైదరాబాద్ నాంపల్లిలోని కమిషన్ ఆఫీసులో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని పేర్కొంది. ఆ రోజు రాలేని అభ్యర్థులు సెప్టెంబర్ 2న హాజరుకావొచ్చని తెలిపింది. అభ్యర్థుల తుదిజాబితాను, సర్టిఫికెట్ల వివరాలను వెబ్‌సైట్ https://www.tspsc.gov.in లో పొందుపర్చినట్టు వెల్లడించింది.

ప్రభుత్వ హాస్టళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

హైదరాబాద్, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ): ఫుడ్ సేఫ్టీ అధికారులు పలు ప్రభుత్వ హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో ఆరు హాస్టళ్లలో, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ ఎస్సీడీడీ హాస్టల్‌లో, ఎస్టీ హాస్టల్‌లో, ఖమ్మం జిల్లా పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, సంగారెడ్డిల్లోని ఎంపీపీటీ రెసిడెన్షియల్ స్కూళ్లలో తనిఖీలు చేశారు. వంట గదిలో పారిశుధ్యం, ఆహారం వండుతున్న తీరును పరిశీలించారు.

తెలుగు రాష్ట్రాల్లో ఏడబ్ల్యూఈఓస్

- మహిళా పారిశ్రామికవేత్తల నైపుణ్య వృద్ధికి తోడ్పాటు
- హైదరాబాద్ కాన్సులేట్ జనరల్ వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ): తెలుగు రాష్ట్రాల్లో మహిళా సాధికారత కోసం సమష్టిగా పనిచేయడం సంతోషంగా భావిస్తున్నామని హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ తెలిపారు. అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అలయన్స్ ఫర్ కమర్షియలైజేషన్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ రిసెర్చ్ భాగస్వామంతో మహిళా పారిశ్రామికవేత్తల కోసం అకాడమీ(ఏడబ్ల్యూఈ)లు ఏర్పాటుచేయనున్నట్టు బుధవారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. 60 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు నైపుణ్యాలు, వనరులు కల్పించడం తోపాటు వారి సాధికారతే లక్ష్యంగా పనిచేస్తాయని పేర్కొన్నారు.

సీపీఆర్ చేసి.. పురిటి బిడ్డను బతికించి

అప్పుడే పుట్టిన మగ శిశువును సీపీఆర్ చేసి బతికించారు 108 వాహన సిబ్బంది. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం వెంకటాపూర్‌కు చెందిన శైలజకు బుధవారం పురిటినొప్పులు రాగా, 108కు సమాచారం ఇచ్చారు. సిబ్బంది అక్కడికి వెళ్లేసరికి శైలజ మగబిడ్డకు జన్మనిచ్చింది. శిశువుకు ఊపిరి ఆడకపోవడంతో పైలెట్ సంపత్, ఈఎంటీ రమేశ్ సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడారు.

-జన్నారం

రూ.46 లక్షల గంజాయి పట్టివేత

ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి

హైదరాబాద్, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ): మోహదీపట్నం నుంచి అత్తాపూర్ 'మొగల్ కానాలా'లో రూ. 46 లక్షల విలువ చేసే హషీష్ ఆయిల్, గంజాయిని పట్టుకున్నట్టు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. ఎక్సైజ్ భవన్‌లో బుధవారం కేసు వివరాలను వెల్లడించారు. కడపకు చెందిన సాధిక్‌వలీ, రంపచోడవరానికి చెందిన హరికుమార్, సత్యనారాయణ హైదారాబాద్‌కు 4.2 కిలోల హషీష్ ఆయిల్‌ను సరఫరా చేస్తుండగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పట్టుకున్నది. మరో బృందాన్ని రాజమండ్రికి పంపించి అక్కడి నుంచి 70.15 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నది. హషీష్ ఆయిల్, గంజాయి విలువ రూ. 46 లక్షల మేర ఉంటుంది.

ఇరిగేషన్ ఏఈఈ నియామకాలు

31 నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్

హైదరాబాద్, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ): టీజీపీఎస్సీ రాత పరీక్ష ద్వారా ఇటీవల ఎంపికై, ఇరిగేషన్ శాఖలోని సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాలకు అలాటైన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ)లకు ఈ నెల 31 నుంచి జలసౌధలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించనున్నారు. ఈ మేరకు ఈఎన్సీ అనిల్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 31న సివిల్, సెప్టెంబర్ 2న ఉదయం ఎలక్ట్రికల్, మధ్యాహ్నం అగ్రికల్చర్, 3న మల్టీజోన్ సివిల్ ఇంజినీర్ అభ్యర్థులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కొనసాగుతుందని వెల్లడించారు. అభ్యర్థులు ఇరిగేషన్ శాఖ హెచ్‌ఆర్‌ఎంఎస్ పోర్టల్‌లో లాగిన్ అయ్యి వివరాలను నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9502500322, 9704314566 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



నేడే చూడండి
N.SRINIVASA REDDY PRESENTS
ARULNITHI IN
డిమాంటి కాలనీ 2
AJAY R GNANAMUTHU FILM
సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని 70 -దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,6.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మీ - శంషాబాద్ 11.30,6.00
అపర్ణ నల్లగండ్ల 11.00,5.00,10.40
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.10,10.45
PVR పెంట్రల్‌మాల్- పంజాగుట్ట 11.15,1.45,7.55
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్ 11.00,7.50,11.10
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 10.20,7.45,10.50
PVR గలేరియా - పంజాగుట్ట 1.30,7.40,10.25
PVR పివిఆర్- ఎర్రమంజిల్ 10.55,8.05,11.10
PVR ఐకాన్ - మాదాపూర్ 11.00,4.50,11.00
PVR పివిఆర్ - మూసారంబాగ్ 2.05,7.55,11.10
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 10.45,1.35,7.45
PVR ATRIUM -గచ్చిబౌలి 11.15,5.05,10.40
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.25,7.45,10.50
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 12.55,7.15,10.20
INOX ఎం.పి.మాల్- కాచిగూడ 1.20,7.35
INOX పశ్వవెక్లిన్ - కవాడిగూడ 12.40,7.45,10.50
INOX అశోక - వై.జంక్షన్ 10.20,7.35,10.40
INOX PRISM - గచ్చిబౌలి 5.15,11.05
AMR ఎఎంఆర్- మౌలాలి 10.304.15,10.15
MOVIETIME ప్లాటినమ్- అమీర్‌పేట్ 4.45,10.55
MOVIETIME ప్లైమాల్-సనత్‌నగర్ 4.15,9.30
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 4.50,11.00
Cinepolis లులు మాల్- కూకట్‌పల్లి 10.45,5.00
Cinepolis CCPL- మల్కాజ్‌గిరి 1.20,4.50,10.45
Cinepolis డి.ఎస్